తెలంగాణ బడ్జెట్ 2.72 లక్షల కోట్లు!

- నేడు అసెంబ్లీలో ఓట్ ఆన్ అకౌంట్ ప్రవేశపెట్టనున్న మంత్రి భట్టివిక్రమార్క
- గత బడ్జెట్ కంటే 20 వేలకోట్లు తక్కువ
- కేంద్ర గ్రాంట్‌లను తగ్గించే ప్రయత్నం

హైదరాబాద్, ఫిబ్రవరి 9 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్నది. ఈ సారి సుమారు రూ.2.72 లక్షల కోట్లతో బడ్జెట్‌ను ప్రతిపాదించవచ్చని తెలుస్తున్నది. శనివారం ఉదయం 9 గంటలకు అసెంబ్లీ ఆవరణలో జరుగనున్న రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌కు ఆమోదం తెలుపనున్నారు. ఆ తర్వాత మధ్యాహ్నం 12 గంటలకు అసెంబ్లీలో డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. మరోవైపు శాసన మండలిలో ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బడ్జెట్ ప్రతిపాదనలను చదవనున్నారు. తిరిగి సోమవారం అసెంబ్లీ, మండలిలో వేర్వేరుగా బడ్జెట్ అంశాలపై చర్చ జరుగనున్నది. ఈ ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో ఎలాంటి ప్రతిపాదనలు లేకుండా.. కేవలం ఖర్చులు మాత్రమే ఉంటాయని తెలుస్తున్నది. ఏటా సాధారణంగా జరిగే.. ప్రభుత్వ కార్యకలాపాలు, శాఖల నిర్వహణ, ఉద్యోగుల జీత భత్యాలు, పెన్షన్ పంపిణీ వంటివి మాత్రమే ఉంటాయని సమాచారం. లోక్‌సభ ఎన్నికల అనంతరం మళ్లీ జూన్ లేదా జూలై నెలలో పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం ఉన్నది.

తెలంగాణ అప్పు మరో వెయ్యికోట్లు

బాండ్ల విక్రయం ద్వారా రుణం ● ఇప్పటివరకు రూ.6,400 కోట్ల అప్పు

హైదరాబాద్, ఫిబ్రవరి 9 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ ప్రభుత్వం ఎడాపెడా అప్పులు చేసి రాష్ట్రాన్ని రుణాల ఊబిలో ముంచిందని అసత్య ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ సర్కారు.. అధికారంలోకి వచ్చిన గత రెండు నెలల నుంచి తాను కూడా అప్పులు చేసే పనిలోనే నిమగ్నమైంది. తాజాగా శుక్రవారం మరో వెయ్యికోట్ల అప్పు చేయడంతో గత రెండు నెలల్లో రేవంత్ సర్కార్ చేసిన అప్పు రూ.6,400 కోట్లకు చేరింది. దేశవ్యాప్తంగా మొత్తం తొమ్మిది రాష్ట్రాలు బాండ్ల విక్రయం ద్వారా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి రూ.17,500 కోట్ల అప్పులు తీసుకున్నాయి. ఇందులో తెలంగాణ 22 సంవత్సరాల కాల పరిమితితో రూ.1,000 కోట్ల రుణం తీసుకున్నది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డిసెంబర్ నెలలో 12వ తేదీన రూ.500 కోట్లు, 19వ తేదీన రూ.900 కోట్లు అప్పు తీసుకున్నది. అదేవిధంగా.. జనవరి 9వ తేదీన రూ.1000 కోట్లు, 16వ తేదీన రూ.2వేల కోట్లు, 30న రూ.1,000 కోట్లు అప్పు తెచ్చింది. ఇవి కాకుండా మరో మూడు నెలల్లో రూ.9 వేలకోట్లు రుణం తీసుకోనున్నది. తెలంగాణ తీసుకోనున్న రుణాల వివరాలను ఆర్బీఐ ఇటీవల విడుదల చేసింది.

కేంద్ర గ్రాంట్‌ను తగ్గించే ప్రయత్నం

గతంకంటే ఈ సారి బడ్జెట్‌లో సుమారు రూ.20 వేల కోట్ల వరకు తక్కువగా ఉండే అవకాశం ఉన్నది. నిరుడు 2023-24లో అప్పటి ఆర్థిక మంత్రి హరీశ్‌రావు రూ.2,90,396 కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అందులో ప్రధానంగా రెవెన్యూ వ్యయం రూ.2,11,685 కోట్లు, మూలధన వ్యయం రూ.37,525 కోట్లుగా ప్రతిపాదించారు. కేంద్రం నుంచి వచ్చే పన్నుల వాటా రూ.21,471 కోట్లు, కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూ.41,259 కోట్లుగా అంచనా వేశారు. అయితే.. కరోనా తర్వాత కేంద్రం రాష్ట్రాలకు ఇచ్చే గ్రాంట్లలో కోతలు విధిస్తున్నది. అందులో ప్రత్యేకించి తెలంగాణకు ఇచ్చే గ్రాంటుల్లో భారీగా కోత పెట్టింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్‌ను బడ్జెట్‌లో తగ్గించాలని చూస్తున్నట్టు తెలిసింది. ఏటా కేటాయింపులతో పోలిస్తే సుమారు 40 నుంచి 50 శాతం గ్రాంటును తగ్గించే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్టు సమాచారం. అందుకే బడ్జెట్‌లో సుమారు రూ.20 వేల కోట్లు తగ్గించనున్నట్టు తెలిసింది.

ఆసరా వచ్చిందోచ్!

లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ ● 'నమస్తే' కథనంతో కదిలిన సర్కారు

నమస్తే ఎఫెక్ట్

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 9 (నమస్తేతెలంగాణ): ఎట్టకేలకు ఆసరా లబ్ధిదారులకు పింఛన్ అందింది. శుక్రవారం ఉదయమే నగదు ఖాతాల్లో జమైంది. 'పింఛనో రామచంద్ర' శీర్షికన శుక్రవారం 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైన కథనానికి సర్కార్ స్పందించింది. వెంటనే రాష్ట్రంలోని వృద్ధులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు, దివ్యాంగులు, నేత, గీత కార్మికులు, బోదకాలు, డయాలసిస్ బాధితుల ఖాతాల్లో పింఛన్ డబ్బులు జమచేసింది. అయితే డిసెంబర్, జనవరి రెండు నెలల పింఛన్లు రావాల్సి ఉండగా, డిసెంబర్ నెల పింఛన్లనే సర్కారు వేసింది. రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా 1,20,862 మంది లబ్ధిదారులకు రూ.26,53,65,712 ఒక్కరోజే బ్యాంకు ఖాతాలో జమయ్యాయి. కొద్ది రోజులుగా పింఛన్ కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులు నగదు జమకావడంతో సంతోషం వ్యక్తం చేశారు. తమ గోడును సర్కారు దృష్టికి తీసుకెళ్లిన 'నమస్తే తెలంగాణ'కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

● నాగోబా మహాజాతర షురూ

నాగోబా మహాజాతర ప్రారంభమైంది. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కెస్లాపూర్‌లో నాగోబాకు మెస్రం వంశీయులు శుక్రవారం అర్ధరాత్రి మహాపూజలు చేసి జాతరను ప్రారంభించారు. మెస్రం వంశీయులతోపాటు ఆదివాసీ గిరిజన భక్తజనంతో నాగోబా ఆలయం కిక్కిరిసిపోయింది. అర్ధరాత్రి వరకు సంప్రదాయ ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా మైసమ్మ దేవతకు, ఆ తర్వాత నాగోబాదేవత, సతీదేవత, బాన్‌దేవతలకు పూజలు చేశారు. ఈ పూజలో కలెక్టర్ రాహుల్ రాజ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, మాజీ ఎంపీ నగేశ్, ఇన్‌చార్జి ఐటీడీఏ పీవో ఖుష్బు గుప్తా, ఎస్పీ గౌస్ ఆలం పాల్గొన్నారు. -ఇంద్రవెల్లి

కరీంనగర్ జిల్లా జమ్మికుంట సమావేశంలో ఐక్యతను చాటుతున్న దళితబంధు సాధన సమితి నాయకులు

'దళితబంధు' కోసం ఉద్యమిస్తాం

- రెండో విడత నిధులను సాధిస్తాం
- దళితబంధు సాధన సమితి స్పష్టీకరణ
- జమ్మికుంటలో 4వేల మందితో సమావేశం

జమ్మికుంట, ఫిబ్రవరి 9: దళితబంధు కోసం ఐక్యంగా ఉద్యమిస్తామని దళితబంధు సాధన సమితి నాయకులు తెలిపారు. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి నిధులు సాధిస్తామని చెప్పారు. అప్పటికీ ప్రభుత్వం దిగిరాకపోతే వచ్చే ఎంపీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. దళితబంధు సాధన సమితి-హుజూరాబాద్ నియోజకవర్గం ఆధ్వర్యంలో శుక్రవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంటలోని సాయి గార్డెన్‌లో దళితబంధు రెండో విడతలో ఎంపికైన లబ్ధిదారుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ సర్కార్ దళితుల ఆర్థికాభివృద్ధి కోసం దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టిందని, నియోజకవర్గంలో అర్హులైన లబ్ధిదారులకు మొదటి విడత నిధులు వచ్చాయని తెలిపారు. వచ్చిన రూ.5 లక్షలతో లబ్ధిదారులు యూనిట్లను ఏర్పాటు చేసుకున్నారని, రెండో విడత నిధుల కోసం ఎదురు చూస్తున్నారని చెప్పారు. లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు ఉన్నాయని, వాటిని ఫ్రీజ్ చేయడం బాధాకరమని అన్నారు. ఫ్రీజ్ చేసిన నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిధులు సకాలంలో రాకపోవడంతో కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఎవరు కూడా ఆత్మహత్యలకు పాల్పడవద్దని సూచించారు. సమావేశంలో దళితబంధు సాధన సమితి నాయకులు కొలుగూరి సురేశ్, మంద రాజేశ్, కొలుగూరి నరేశ్, రామంచ రాకేశ్, గాజుల శ్రావణ్, మహేందర్‌తోపాటు దాదాపు 4 వేల మంది లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఒకటి నుంచి టెన్త్ ప్రీ ఫైనల్

హైదరాబాద్, ఫిబ్రవరి 9 (నమస్తే తెలంగాణ) : పదో తరగతి విద్యార్థులకు మార్చి 1 నుంచి 11 వరకు ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించాలని ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రాధారెడ్డి ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం ప్రీ ఫైనల్ షెడ్యూల్ విడుదల చేశారు. మార్చి 1న మొదటి భాష, 2న రెండోభాష, 4న మూడో భాష, 5న గణితం, 6న భౌతికశాస్త్రం, 7న జీవ శాస్త్రం, 11న సాంఘికశాస్త్రం పేపర్లకు పరీక్షలను నిర్వహించాలని, ఫిబ్రవరి 28 నుంచి ఇంటర్ వార్షిక పరీక్షలున్నందున టెన్త్ ప్రీఫైనల్ మధ్యాహ్నం వేళలో నిర్వహించాలని సూచించారు.

15 నుంచి ఈసెట్ దరఖాస్తులు

హైదరాబాద్, ఫిబ్రవరి 9 (నమస్తే తెలంగాణ): పాలిటెక్నిక్, బీఎస్సీ గణితం పూర్తిచేసిన వారికి బీటెక్‌లో ల్యాట్రల్ ఎంట్రీ కోసం నిర్వహించే టీఎస్ ఈసెట్ షెడ్యూల్ విడుదలైంది. 14న టీఎస్ ఈసెట్ నోటిఫికేషన్ విడుదల కానుండగా, 15 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తారు. శుక్రవారం హైదరాబాద్ మాసబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఈసెట్ కమిటీ మొదటి సమావేశం జరిగింది. ఇందులో ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆర్ లింబాద్రి, వైస్ చైర్మన్ ఎస్కే మహమూద్, ఉస్మానియా వీసీ డీ రవీందర్, ఉన్నత విద్యామండలి కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈసెట్-24 షెడ్యూల్‌ను ఖరారు చేసి, విడుదల చేశారు. ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 16 వరకు ఈసెట్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. రూ.500 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 22, రూ.1000 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 28 వరకు దరఖాస్తు చేసుకొనే అవకాశం ఉన్నది. మే 6న ఉదయం 9 నుంచి 12 వరకు ఈసెట్ నిర్వహిస్తారు.

పారిశుధ్య కార్మికురాలిపై లైంగిక దాడికి యత్నం

- సూపర్‌వైజర్‌కు దేహశుద్ధి
- నాగర్‌కర్నూల్‌లో ఆందోళన

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 9 : పారిశుధ్య కార్మికురాలిపై ఓ సూపర్‌వైజర్ లైంగిక దాడికి యత్నించాడు. ఈ ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో శుక్రవారం వెలుగుచూసింది. వివరాలు ఇలా.. స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలో పైవేటు సెక్యూరిటీ ఆఫీస్ ఉన్నది. ఇక్కడి నుంచే మెడికల్ కళాశాలలో పని చేసేందుకు పారిశుధ్య కార్మికులను పంపిస్తుంటారు. వీరికి మహేశ్ అనే వ్యక్తి సూపర్‌వైజర్‌గా వ్యవహరిస్తున్నాడు. మెడికల్ కళాశాలలో విధులు ముగిశాక సెక్యూరిటీ ఆఫీస్ వద్ద పని ఉన్నది రావాలని మహేశ్ ఓ మహిళా కార్మికురాలికి సూచించాడు. ఆమె అక్కడికి వచ్చే సరికి మహేశ్ మద్యం మత్తులో కనిపించాడు. సదరు మహిళ గది లోపలికి వెళ్లే సరికి తలుపులు మూసేసి అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఆమె ప్రతిఘటించి, అరుస్తూ తలుపులు తెరుచుకొని బయటకు పరుగులు పెట్టింది. ఆ తర్వాత విషయాన్ని భర్తకు చెప్పడంతో మహేశ్ అక్కడి నుంచి పరారయ్యాడు. శుక్రవారం ఉదయం మహిళా కార్మికులు, వారి బంధువులు పెద్ద ఎత్తున వైద్య కళాశాల వద్దకు చేరుకున్నారు. అప్పటికే అక్కడున్న మహేశ్‌కు దేహశుద్ధి చేశారు. ఏఎస్సై చంద్రయ్య ఘటనా స్థలానికి చేరుకొని మహేశ్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీంతో కొద్దిసేపు వైద్య కళాశాల వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. కాగా తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో మహిళా కార్మికులతో కలిసి ఆందోళనకు దిగారు. మహేశ్‌ను వెంటనే శిక్షించాలని రాష్ట్ర కార్యదర్శి సురేశ్ డిమాండ్ చేశారు.

ఎస్సీఈఆర్టీలో మళ్లీ డిప్యుటేషన్లు

11 నుంచి 17 వరకు దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 9 (నమస్తే తెలంగాణ) : ఎస్సీఈఆర్టీ ప్రక్షాళనలో భాగంగా టీచర్లు, హెచ్‌ఎంల డిప్యుటేషన్‌ను రద్దుచేసిన ప్రభుత్వం.. మళ్లీ ఎస్సీఈఆర్టీని డిప్యుటేషన్ల ద్వారానే నింపనున్నది. ఇందుకు ఆసాహులైన టీచర్లు, హెచ్‌ఎంల నుంచి ఈ నెల 11 నుంచి 17 వరకు దరఖాస్తులను స్వీకరిస్తామని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ శ్రీదేవసేన తెలిపారు. ఎస్సీఈఆర్టీలో 28 రకాల పోస్టులున్నాయి. గతంలో నోటిఫికేషన్ లేకుండా డిప్యుటేషన్లతో భర్తీ చేయగా, తాజాగా నోటిఫికేషన్ జారీచేసి, సెలెక్షన్ ప్రక్రియ ద్వారా డిప్యుటేషన్లకు ఎంపిక చేస్తారు. ఈ 28 పోస్టుల భర్తీకి శుక్రవారం నోటిఫికేషన్ జారీచేశారు. ప్రభుత్వ, లోకల్‌బాడీ బడుల్లో పదేండ్లు బోధనానుభవం ఉన్న వారే వీటికి అర్హులు. ఎంపికైన వారు రెండేండ్లపాటు డిప్యుటేషన్‌పై కొనసాగుతారు.

28న లాసెట్ నోటిఫికేషన్

- మార్చి 1 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు
- ఉన్నత విద్యామండలి షెడ్యూల్ విడుదల

హైదరాబాద్, ఫిబ్రవరి 9 (నమస్తే తెలంగాణ) : లా, పీజీ లాసెట్ నోటిఫికేషన్ ఈ నెల 28న విడుదల కానున్నది. మూడు, ఐదేండ్ల లా, ఎల్‌ఎల్‌ఎం కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులను మార్చి 1 నుంచి ఆన్‌లైన్ ద్వారా స్వీకరిస్తారు. లాసెట్ కమిటీ సమావేశం శుక్రవారం హైదరాబాద్ మాసాబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 2024 -25 విద్యా సంవత్సరానికి లా, పీజీ లాసెట్ షెడ్యూల్‌ను ఖరారు చేసి, విడుదల చేశారు. వివరాలకు www.lawcet.tsche.ac.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని లాసెట్ కన్వీనర్ బీ విజయలక్ష్మి సూచించారు. సమావేశంలో ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆర్ లింబాద్రి, వైస్ చైర్మన్ ఎస్కే మహమూద్, ఉస్మానియా వీసీ డీ రవీందర్, ఉన్నత విద్యామండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్ పాల్గొన్నారు.

లాసెట్, పీజీ లాసెట్ షెడ్యూల్

నోటిఫికేషన్ విడుదల	28-02-24
దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం	01-03-24
తుది గడువు	15-04-24
ఆలస్య రుసుముతో దరఖాస్తుకు గడువు	25-05-24
పరీక్షలు	03-06-24
పరీక్షా సమయం (మూడేండ్ల ఎల్ఎల్‌బీ)	ఉదయం 10:30 నుంచి మ.12 గంటల వరకు
ఐదేండ్ల ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్‌ఎం	మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు

గ్రూప్-4 ఫలితాలు విడుదల

మూడోపేజీ తరువాయి...

చివరిస్థానంలో నిలిచాడు. ఇక రంగారెడ్డి జిల్లాకు చెందిన ఒక్కరు 10.318 మార్కులు, వికారాబాద్ జిల్లా అభ్యర్థి 11.425, హైదరాబాద్ జిల్లా అభ్యర్థి 12.445, నాగర్‌కర్నూల్ జిల్లా అభ్యర్థి 14.524 మార్కులతో కింది నుంచి ఐదు స్థానాల్లో నిలిచారు. అయితే ప్రస్తుతానికి జనరల్ ర్యాంకులను ప్రకటించారు. అయితే రోస్టర్, స్థానికత అధారంగా అభ్యర్థులను ఉద్యోగులకు ఎంపికచేస్తారు. త్వరలోనే సర్టిఫికెట్ వెరిఫికేషన్ షెడ్యూల్ కూడా టీఎస్‌పీఎస్సీ విడుదల చేయనున్నది.

టాప్ ర్యాంకర్ల హాల్‌టికెట్లు

ర్యాంకు	హాల్‌టికెట్ నంబర్	మార్కులు	జిల్లా
1	2192222867	220.458	కుమ్రంభీంఆసిఫాబాద్
2	2191666307	219.009	వనపర్తి
3	2191244351	217.226	ఆదిలాబాద్
4	2191943815	216.377	నల్లగొండ
5	2192335135	215.213	పెద్దపల్లి
6	2191353219	215.070	కరీంనగర్
7	2191854970	214.786	నిజామాబాద్
8	2192023219	214.279	మహబూబ్‌నగర్
9	2193442134	214.250	భద్రాద్రికొత్తగూడెం
10	2191729922	213.344	పెద్దపల్లి

టీఎస్‌పీఎస్సీ సభ్యుడిగా రామ్మోహన్‌రావు ప్రమాణ స్వీకారం



హైదరాబాద్, ఫిబ్రవరి 9 (నమస్తే తెలంగాణ) : టీఎస్‌పీఎస్సీ సభ్యుడిగా నియమితులైన వై రామ్మోహన్‌రావు శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. హైదరాబాద్ నాంపల్లిలోని కమిషన్ కార్యాలయంలో చైర్మన్ మహేందర్‌రెడ్డి ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు. నూతన సభ్యులుగా పాల్వాయి రజినీ కుమారి, రామ్మోహన్‌రావు, యాదయ్య, అనితరాజేంద్ర, అమీరుల్లాఖాన్‌లను నియమించిన విషయం తెలిసిందే.

BLASTING BLOCKBUSTER నేడే చూడండి

సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ (150/-, 110/-, 50/-)
11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

(టికెట్ ధర: 225/- 150/-, 50/-) తారకరాము 70 ఎ/సి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
(టికెట్ ధర: 150/- 100/-) అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
(టికెట్ ధర: 175/- 110/-, 50/-) ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.30,9.30PM
(టికెట్ ధర: 150/- 110/-, 50/-) శ్రీలక్ష్మీ - కర్మన్‌ఘాట్ 11.15,6.15PM
(టికెట్ ధర: 150/- 110/-, 50/-) మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
(టికెట్ ధర: 350/-295/-) ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 9.30,10,10.12.45,3.55,7.05,10.15
(టికెట్ ధర: 350/-295/-) ఎఎఏ సినిమాస్ - అమీర్‌పేట 10.15,1.20,4.30,7.35,10.40
(టికెట్ ధర: 200/-) ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 8.00,9.00,11.00,12.00,2.00, 5.00,5.20,8.00,11.00
(టికెట్ రేట్స్ 200/-250/-) బుకాక్ - బంజారాహిల్స్ 10.10, 1.20,3.00,4.10,7.30,10.00,10.50
(టికెట్ రేట్స్ 200/-250/-) జి.ఎప్.ఎమ్ - మదీనాగూడ 9.30,12.40,4.00,7.20,10.40
(టికెట్ రేట్స్ 200/-250/-) ఎం.పి.మాల్ - కాచిగూడ 9.30,12.40,4.00,7.20,10.40
(టికెట్ రేట్స్ 200/-250/-) పత్వన్నెప్లెక్స్ - కవాడిగూడ 9.30 12.50,4.10,6.40,7.30,10.00,10.50
(టికెట్ రేట్స్ 200/-250/-) అశోక ఎ/సి - వై.జంక్షన్ 9.30 12.40,4.10,4.40,7.30,10.50
(టికెట్ రేట్స్ 200/-,300/-) ఆర్.కె - బంజారాహిల్స్ 10.00,1.10,4.30,7.50,11.00
(టికెట్ రేట్స్ 200/-,300/-) పంజాగుట్ట - పంజాగుట్ట 10.00,1.00,3.40,4.20,7.40,11.00
(టికెట్ రేట్స్ 200/-,300/-) ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.00,1.20,4.00,4.40,7.20,10.40
(టికెట్ రేట్స్ 200/-,300/-) ఫొరంమాల్ - కూకట్‌పల్లి 9.50,12.05,1.00,2.50,4.20 ,7.00,7.40,10.20,11.00
(టికెట్ రేట్స్ 200/-,300/-) గచ్చిలియా - పంజాగుట్ట 10.05 12.05,1.25,4.10,7.00,7.40,11.00
(టికెట్ రేట్స్ 200/-,300/-) పివిఆర్ - ఎర్రమంజిల్ 10.00 1.20,3.50,7.10,7.40,10.30,11.00
(టికెట్ రేట్స్ 200/-,300/-) పివిఆర్ - మూసారంబాగ్ 10.00 1.20,3.50,4.40,7.10,10.30
రామకృష్ణ 70 - అబిడ్స్ 11.00,2.30,6.00,9.30
(టికెట్ ధర:150/-, 110/-, 50/-) వెంకటరమణభద్రాచలి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
(టికెట్ ధర:150/-, 110/-, 50/-) భ్రమరాంబ - కూకట్‌పల్లి 2.30,9.30PM
(టికెట్ ధర:150/-, 110/-, 50/-) కోదాండ్ - బిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
(టికెట్ ధర:150/-, 110/-, 50/-) ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
(టికెట్ ధర:150/-, 110/-, 50/-) శ్రీరమణ 70 ఎ/సి - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
(టికెట్ ధర:150/-, 110/-, 50/-) జ్యోతి 70 ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
(టికెట్ ధర:150/-, 110/-, 50/-) అలంకార్ ఎ/సి - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
(టికెట్ ధర:150/-, 110/-, 50/-) ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
(టికెట్ ధర:150/-, 110/-, 50/-) గోకుల్ 70 ఎ/సి - బర్కత్‌పుర 11.30,2.30,6.30,9.30
(టికెట్ ధర:150/-, 110/-, 50/-) పండిత - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30
(టికెట్ ధర:150/-, 110/-, 50/-) శివశక్తి 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
(టికెట్ ధర:150/-, 110/-, 50/-) శ్రీలక్ష్మీ కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
(టికెట్ ధర:150/-, 110/-, 50/-) శ్రీరమణ - నాగర్‌కర్నూల్ 11.00,2.00,6.00,9.00
(టికెట్ ధర:150/-, 110/-, 50/-) లక్ష్మీ ఎ/సి - కల్వకుర్తి 11.00,2.00,6.00,9.00
(టికెట్ ధర:150/-, 110/-, 50/-) శ్రీరామ ఎ/సి - జగిత్యాల 11.00,2.00,6.00,9.00
(టికెట్ ధర:150/-, 110/-, 50/-) పటరాజ్ - సిరిసిల్ల 11.00,2.00,6.00,9.00
(టికెట్ ధర:150/-, 110/-, 50/-) అన్నపూర్ణ - జమ్మికుంట 11.00,2.00,6.00,9.00
(టికెట్ ధర:150/-, 110/-, 50/-) శ్రీనివాస ఎ/సి - పెద్దపల్లి 11.00,2.00,6.00,9.00
(టికెట్ ధర:150/-, 110/-, 50/-) శివపరాక్షణ్ణ - వేములవాడ 11.00,2.00,6.00,9.00
(టికెట్ ధర:150/-, 110/-, 50/-) పటరాజ్ - హుజూరాబాద్ 11.00,2.00,6.00,9.00
(టికెట్ ధర:150/-, 110/-, 50/-) లక్ష్మీ ఎ/సి - కోరుట్ల 11.00,2.00,6.00,9.00
(టికెఎం ఎ/సి - హుస్నాబాద్ 11.00,2.00,6.00,9.00
(టికెట్ ధర:150/-, 110/-, 50/-) శ్రీనివాస - చొప్పదండి 11.00,2.00,6.00,9.00
(టికెట్ ధర:150/-, 110/-, 50/-) పద్మావతి ఎ/సి - సూర్యాపేట 11.00,2.00,6.00,9.00
(టికెట్ ధర:150/-, 110/-, 50/-) మోహర్‌రంగ ఎ/సి - పరశ 11.00,2.00,6.00,9.00
(టికెట్ ధర:150/-, 110/-, 50/-) శ్రీలక్ష్మీ ఎ/సి - ధోర్నకల్ 11.00,2.00,6.00,9.00
(టికెట్ ధర:150/-, 110/-, 50/-) మోహన్ - కేసముద్రం 11.00,2.00,6.00,9.00
(టికెట్ ధర:150/-, 110/-, 50/-) ఎం.ఎం.మాల్ - కాచిగూడ